సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 18 మార్చి 2024 | పేజీలు 9

## గుమ్మఘట్టలో యథేచ్ఛగా

# అక్రమ ఇసుక రవాణా

- రంగచేడు గ్రామ సమీపంలో వేదవతి నది నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా
- ▪ఓ విలేఖరి కనుసన్నల్లో మొత్తం వ్యవహారం
- పట్టించుకోని అధికారులు
- నిద్రావస్థలో ఉన్నతాధికారులు

**రాయదుర్గం టౌన్, మేజర్**

రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని గుమ్మగట్ట మండలం రంగచేడు గ్రామ సమీపంలో ఉన్న వేదవతి నది నుంచి యదేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పాలకుల



అలసత్వం కారణంగా ఈ మొత్తం వ్యవహారం మూడు పువ్వులు ఆరుకాయలుగా జరిగిపోతోంది. అడ్డుకునే వారే లేకపోవడంతో ఆ ప్రాంతంలో

మిగతా 2లో

## కనీస మద్దతు లభించని వైనం

ప్రభుత్వ వ్యతిరేకతతో డీలాపడిన మెట్టు

# పట్టు కోల్పోతున్న మెట్టు!!ట




రాయదుర్గం నియోజకవర్గంలో మెట్టు గోవిందరెడ్డి తన పట్టును పూర్తిగా కోల్పోయారు. ఆయా ప్రాంతాలలో కనీసం మద్దతు లభించకపోవడంతో ఆయన డీలాపడినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతతో ఆయన సందిగ్ధంలో ఉన్నారని దీంతో ఆయా ప్రాంతాలలో పర్యటించేందుకు కూడా వెనుకాడుతున్నట్లు సమాచారం. ఎటూ పాలుపోని పరిస్థితుల్లో అత్యంత నిరాశ నిస్పృహలతో ప్రచారం కూడా చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిసింది.

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :**

ఆయా ప్రాంతాలలో పర్యటించినప్పుడు కనీస మద్దతు లభించకపోవడంతో ఆయన పూర్తిగా నియోజకవర్గంలో పట్టును కోల్పోయారని అంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కనీస అవగాహన లేకపోవడం గత ఐదేళ్ల కాలంలో ఆయన ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా చేయకపోవడంతో ప్రజా మద్దతు లేదని అంటున్నారు. కేవలం నామమాత్రంగా ఆయా ప్రాంతాలలో పర్యటిస్తూ చేతులు దులుపుకుంటున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో దిక్కుతోచని

02 పేజీలో

« మెట్టుపై కాలువ ఓ స్థాయి ఎదిగారని వినికిడి

« తాజా మాజీ ఎమ్మెల్యే ఎఫెక్ట్

వ్యవహారంలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. మెట్టు గోవిందరెడ్డిపై కాలువపై స్థాయిలో నిలిచారని అంటున్నారు. అటు ప్రచారంలో ఇటు పార్టీ చేరికలలో కూడా కాల్వ శ్రీనివాసులు మెట్టుపై ఓ మెట్టు ఎక్కి దూసుకు వెళ్తున్నట్లు సమాచారం. రాయదుర్గం నియోజకవర్గంలో బీసీ మార్కుతో కాల్వ శ్రీనివాసులు దూసుకు వెళ్తున్న నేపథ్యంలో ఈయనకు కనీస మద్దతు కూడా లేకపోవడం పార్టీ శ్రేణులు పూర్తిగా దూరం అవడంతో ఈయన సందిగ్ధంలో పడినట్లు సమాచారం.

**తాజా మాజీ ఎమ్మెల్యే ఎఫెక్ట్**

నియోజకవర్గంలో కాపు రామచంద్రారెడ్డి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న నేపథ్యంలో ఈయన గత ఐదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క కార్యక్రమాన్ని కూడా నిర్వహించకపోవడం

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# పటిష్టంగా అమలు పరచాలి

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు,కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేం దుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివా రం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్

మిగతా 02



- ప్రభుత్వ బ్యాన్ సమయంలో పోస్టింగులు...
- ఆ ఇద్దరు ఇంజనీర్లను వెనకేసుకొస్తున్న ఎస్ ఈ, ఈఎన్సీ

# మేఘ మిస్ గైడ్!

« ఒకరు అనంతలో, మరొకరు ధర్మవరంలో కాలక్షేపంగా విధులు

« నిఘా పెడితే ఇట్టే దొరకనున్న మేఘ తప్పులు

ప్రభుత్వ నిబంధనలు ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా ఏపీ ఈఎన్సీ విభాగం అమలు చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఉదాహరణలు ఒకసారి పరిశీలిస్తే ఇటీవల కాలంలో అనంతపురం నగరపాలక సంస్థ నుండి సుధారాణి, నరసింహులు, సుబ్రహ్మణ్యం లను ప్రభుత్వ బదిలీల బ్యాన్ వచ్చేముందు బదిలీ చేశారు. అయితే వీరితో పాటు ఉన్న రాంప్రసాద్ డిఈకి కూడా బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. అయితే ఆయన ను మాత్రమే ఇక్కడ ఉంచుకొని చేయకూడని పనులన్నీ చేయించుకుని కొంతకాలం కొనసాగించారు.

**అనంతపురం,మేజర్ న్యూస్**

రెగ్యులర్ ఆర్డర్ ధర్మవరంకు వచ్చినప్పటికీ ఆయన అక్కడికి మొదట్లో వెళ్లలేదు. తర్వాత వర్కింగ్ అరేంజ్మెంట్ కింద ఆగమేఘాలపై ప్రభుత్వ బదిలీల బ్యాన్ ఉన్న సమయంలో గుత్తికి వేయించుకున్నాడు. అయితే ఈసారు గురించి బాగా తెలిసిన వారు అక్కడికి రానివ్వలేదు.

మిగతా 03




# అంతా బోగస్!!

## తాడిపత్రి నియోజకవర్గంలోని చిన్న పొలమడ భూములు బోగస్

- ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు
- యథేచ్ఛగా భూ వ్యవహారం

జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఉన్న చిన్న పొలమడ గ్రామంలో బోగస్ భూ వ్యవహారం. అత్యంత గోప్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ను వేసి విక్రయించేందుకు ఎమ్మెల్యే అనుచరుడు వ్యవహారాన్ని చక్కదిద్దాడు.

**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్ :**

**వివరాలలోకి వెళ్తే..**

చిన్న పొలమడ గ్రామంలోని సర్వే నంబర్ 422, 382, 385లో గల భూముల సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని హెచ్చరిక బోర్డు వెలసింది. ఈ అంశానికి సంబంధించి ఆరా తీస్తే సంబంధిత బోర్డును ఏర్పాటు చేసింది గ్రామానికి చెందిన సర్పంచ్ అని తెలిసింది. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు నాగార్జున రెడ్డి ఎలాంటి పంచాయతీ అనుమతులు లేకుండా వెంచర్ను ఏర్పాటు చేశారు. కేవలం వెంచర్ను ఏర్పాటు చేయడమే కాకుండా అక్కడ పెద్ద

మిగతా 03

## అభ్యర్థులకు దబిడి దిబిడే..

పోలింగ్ డే ఆలస్యం కావడంతో ఆర్థిక భారం..



# తడిసి మోపెడు...

- లెక్కకు మించి అప్పులు చేయాల్సిన పరిస్థితి..
- భోషాణాలు భోజనాలకే ఖాళీ..
- అదనంగా డబ్బు మద్యం పంపిణీ..
- రోజుకు రూ. 10 లక్షల నుండి రూ. 25 లక్షల పై మాటే ఖర్చు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయని ఎదురు చూసిన నేతలు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం పోలింగ్ డే ఆలస్యం కావడమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అసలు విషయానికొస్తే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు రెండవ విడతలో జరుగుతాయని అందరూ భావించారు. అయితే ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యంగా విడుదల చేస్తూ ఎన్నికలను నాలుగవ విడతలో మే 13వ తేదీన నిర్వ హించనున్నారు. దీంతో అభ్యర్థులు తలలు పట్టుకోవాల్సి వస్తుంది. నేటికీ సరిగ్గా నెలరోజుల తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలయితే.. ఆ తర్వాత 24 రోజుల అనంతరం ఎన్నికలు జరగనున్నాయి.

మిగతా 03

# గుర్తుతెలియని మృతుని ఆచూకి లభ్యం

## కుటుంబ సభ్యులకు అందించిన సాయి ట్రస్ట్

## - సామాజిక మాధ్యమాల ద్వారా మృతుడి ఆచూకి లభ్యం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నిన్న కొంతమంది మొదటి రోడ్డుకు చెందినటువంటి స్థానికులు సాయి ట్రస్ట్ కు ఫోన్ చేసి టవర్ క్లాక్ బ్రిడ్జి కింద జై భారత్ కాఫీ వర్క్స్ పక్కన ఒక మృతదేహం ఉందని అతని అంతిమ సంస్కారాలు నిర్వహించమని సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సాయి ట్రస్ట్ బృందం విజయ సాయికుమార్ తో కూడి కలిసి వెళ్లి టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి స్థానికులను ఆరా తీశారు. వెంటనే అతని ఫోటోను తీసి ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాల్ ఇన్స్టాల్ లో పోస్ట్ చేశా చేశామని సాయి కృష్ణ దక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు . కొన్ని గంటల రాత్రికి అతని ఆచూకి లభించగా మృతుడు గుంటకల్ వాసిగా గుర్తించి వెంటనే ఒక ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహాన్ని గుంతకల్ పంపించి రాజేంద్రనగర్ కు పంపించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చివరి చూపు దక్కించిన సాయి ట్రస్ట్ కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క మొత్తం ప్రయత్నంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ అన్వర్ సిఐ సాయి ట్రస్ట్ సభ్యులు ఫస్ట్ రోడ్డు కార్పొరేటర్ మరియు ఆమె భర్త మధుసూదన్ గౌడ్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

# కురుబ యువజన సంఘం ఎన్నిక..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** కనకదాస బాలికల వసతి గృహంలో ఆది వారం కురబ యువజన జిల్లా కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా యువజన అధ్యక్షుడిగా చిత్రా నాగరాజు గౌడ్, గౌరవాధ్యక్షుడిగా ఆర్వేటి నారాయణ స్వామి, ఉపాధ్యక్షులుగా బండి అరుణ, శివ రుద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా జనగాని కాటమయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ... కురబ లకు ఏ సమస్య వచ్చినా పోరాడుతామని ఆ సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాస్, కొనకొండ్ల రాజేష్, పిడుగు కృష్ణమూర్తి, ఎల్ఐసి వెంకటేష్, రామకృష్ణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని 31 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టీ జిల్లారైతాంగాన్ని అదుకోవాలనీ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చెన్నప్ప యాదవ్, సీ.మల్లికార్జున ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా అత్యంత కరువు జిల్లా వరుస కరువులతో కొట్టుమిట్టాడుతుంటే ఖరీఫ్ లో పూర్తిగా రైతులు నష్టపోవడం జరిగిందనీ తెలిపారు. రబీలో కూడా సాగునీరు బోరు బావులు కింద కరెంటు లేక నీరు రాక పంటలన్ని పెట్టిన పెట్టుబడింది నష్టపోవడం జరిగిందని తెలిపారు. కానీ ప్రభుత్వం రబీలో అనంతపురం జిల్లాలో 31 మండలాలుంటే కేవలం 14 మండలాలను కరువుమండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం చాలా దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా,హంద్రీనీవా కాలువలక్రింద సక్రమంగా నీరు వధలక, పంటలు ఎండీపోయి, నష్టపోవడము జరిగిందనీ, రబీలో వేసిన పప్పుశనగ తోపాటు అన్నిరకాలపంటలు లక్షలు రూపాయలు పెట్టుబడీ నష్టపోతే కేవలము 14 మండలాలు మాత్రము కరువు మండలాలుగా ప్రకటించడము కాదు మిగతా17మండలాలను కరువు మండలాలుగా ప్రకటీంచి తక్షణమే కరువు సహాయక చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల కరాటే విన్యాసాలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇంగ్లీష్ మీడి యం స్కూల్లో ఆదివారం కియో జపాన్ షోటోకాన్ కరాటే డు అసోసి యేషన్ ఇండియా కరాటే బెల్ట్ ఎగ్జామి నేషన్ మాస్టర్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నాసిర్ హాజరయ్యారు. కరాటే విద్యార్థిని విద్యార్థులు చేసిన టువంటి పంచెస్ కిక్స్, కథాస్,టైల్స్ బ్రేకింగ్, గర్ల్స్ హెడ్ తో టైల్స్ బ్రేకింగ్ చేయడం అబ్బురపరిచాయి. ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నాసిర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించా లని ప్రత్యేకంగా కరాటేలో బాక్సింగ్ లాంటి యుద్ధ కళల్లో శిక్షణ తీసుకోవాలని కరాటే సాధన చేస్తే ఆరోగ్యంతో పాటు మైం డ్ షార్ప్ గా ఉం టుందన్నారు. అలాగే ఏదైనా సాధించడం కోసం కాన్ఫిడెంట్ లెవె ల్ కూడా పెరుగు తుందని అమ్మాయి లకు ఆత్మరక్షణ గా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే స్పోర్ట్స్ కోటాలో సర్టి ఫికెట్ సాధిస్తే 2% రిజర్వేషన్ ఉంటుందన్నారు. అలాగే అబుబకర్ సిద్ధిక్. అనీష్ అలీ,నో మాన్, జైన్, ఇలియాజ్, సోయబ్, ఉమేష్ అప్స, అబూబకర్ సిద్ధిక్, హాజీర భాను,10 మందికి ఎల్లో బెల్ట్. అందజేశారు. అలాగే తస్మియా ఆరెంజ్ బెల్ట్స్,కాశీఫ్ హుస్సే న్, కి గ్రీన్ బెల్స్ ని ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. శిక్షణ ఇస్తున్న మాస్టర్ అక్బర్ అలీని అభినందించారు.

# గుమ్మఘట్టలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

మొదటి పేజీ తరువాయి

కొందరి వ్యవహారం ఆడింది ఆట పాడింది పాటగా సాగిపోతోంది. ఈ మొత్తం వ్యవహారం తెలిసిన ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వం కారణంగా యదేచ్చగా సాగిపోతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాయదుర్గం నియోజకవర్గం మండల పరిధిలోని జుంజురాం పల్లి ఇసుక రీచ్ రద్దయినప్పటి నుంచి రంగ చేడు గ్రామం నుంచే ఇసుకను యదేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి పోలీసులు కనీసం నిఘా కూడా పెట్టకపోవడం వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో వారికి ఇష్టం వచ్చినట్లు ఉదయం రాత్రి మధ్యాహ్నం అని తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అక్కడ ఉండే రాజకీయ నాయకులకు అది ఓ పెద్ద మాఫియాగా మారింది. ఎవరికివారు దోచుకు తింటున్నారు. ప్రతిరోజు 20 నుంచి 30 ట్రాక్టర్లలో ఇసుకను ఇతర ప్రాంతాలకు ఎలాంటి అద్దు అదుపు లేకుండా తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.



ఓ పత్రికకు సంబంధించిన విలేఖరి ఈ మొత్తం వ్యవహారాన్ని ముందు ఉండి నడిపిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికా విలేఖరి కావడంతో పోలీసుల అండదండలు కూడా ఉన్నాయని వారి కనసన్నల్లోనే ఈ మొత్తం వ్యవహారానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సమాజంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని సమాజ అభివృద్ధికి పాటు పడాల్సిన ఆ వ్యక్తి సమాజ నాశనాన్ని కోరుకుని ఇసుకను తవ్వుకొని జీవనం సాగిస్తున్నాడు. దీన్ని పోలీసులు కూడా ప్రోత్సహిస్తున్నారని, ఆయనకు ఓ రాజకీయ నాయకుడి పూర్తి అండదండలు ఉండడంతో ఎవరు కూడా ఏమి చెప్పకుండా యథేచ్ఛగా వ్యవహారం సాగుతున్నదని ఆరోపణలు ఉన్నాయి.

# నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం...



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి అన్నదానం చేశారు. నూతనపాటి చిరంజీవి మూడవ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తమ్ముడు కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న సంతర్పణ చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్బారావు, నబి రసూల్, కిష్టప్ప, ఓబుళపతి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు కోల్పోతున్న మెట్టు!!

మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఈయనను గుర్తించకపోవడంతో ఈయన సందిగ్ధంలో పడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈయనను గుర్తించే వారే లేకపోవడంతో ఎటూ తోచని పరిస్థితుల్లో అగమ్య గోచరంగా ఆయన పరిస్థితి నెలకొంది. పార్టీ శ్రేణుల నుంచి కూడా కనీసం మద్దతు లభించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం నామమాత్రం గానే నియోజకవర్గంలో తూతూ మంత్రంగా పర్యటించి కార్యక్రమాలను ముగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏమి చేయాలో తెలియని డీలా పరిస్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది.



## మాల మహానాడు ఆధ్వర్యంలో

# వృద్ధులకు అన్నదానం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం విట్టల్ రుక్మిణి విజయ అనాధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాథ వృద్ధులకు మొలక బాల రామాంజనేయులు అన్నదానాన్ని తన చేతిలో మీదుగా అందజేశారు. మాల మహానాడు ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని బాధలకు అన్నదానం చేయడం ఎంతో తృప్తిని కలిగించిందని ఆయన తెలిపారు. విట్టల్ రుక్మిణి విజయ వృద్ధాశ్రమంలో ఉన్న సుమారు 16 వృద్ధులకు అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు మోహన్, వృద్ధాశ్రమం నిర్వాహకులు రాంబాబు పాల్గొన్నారు.

# పటిష్టంగా అమలు పరచాలి

మొదటి పేజీ తరువాయి

ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్ప నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను మరియు 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్య రేఖ, మడకశిర గౌరీ శంకర్, కదిరి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలుపై ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంసిసి,ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫోటోలను, ఇతర క్యాలెండర్లు, జెండాలను, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, రోడ్డు కిరువైపులా, మీటింగ్ ప్రాంతాల్లో అన్ని హోర్డింగులను తక్షణమే తొలగించేలా రిటర్నింగ్ అధికారులు సంబంధిత ఏఆర్వోలు, ఎంపిడిఓలతో మాట్లాడాలని, అన్నింటినీ తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన అదే రోజు నివేదికలను అందించాలన్నారు. సీవిజిల్ యాప్ ను మరింత బలోపేతం చేయాలని, యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాలంటీర్లు ఎక్కడైనా రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటే వారిని సస్పెండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ సూచనలు తప్పనిసరిగా పాటించి ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని ఎన్నికల అధికారులను జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు.

# కరెంట్ షాక్‌తో ఇల్లు దగ్ధం..

## రూ.2లక్షల50వేలు నష్టం

## ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం ఆవేదన



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** పాల్తూరు గ్రామపంచాయితీ మజరా గ్రామం గాజుల మల్లాపురం గ్రామానికి చెందిన హరిజన లింగన్న ఇల్లు పూర్తిగా కరెంట్ సర్క్యూట్ తో కాలిపోయి దాదాపుగా రూ. 2,50,000లు నష్టం జరిగింది. కట్టుబట్టలు తప్ప ఏమి లేవు అని చెప్పడానికి లింగన్న వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై పాల్తూరు సర్పంచ్ ఎస్ రాజశేఖర్, 14వ వార్డు మెంబర్ శంకర్ గౌడ, సామాజిక కార్యకర్త పాల్తూరు ఆనాందరాజ్ లు ఉరవకొండ ఫైర్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులతో మాట్లాడి నష్ట పరిహారం చెల్లించే విధంగా సహాయం చేయమని కోరడం జరిగింది.

# మేఘ మిస్ గైడ్!

మొదటి పేజీ తరువాయి

మళ్లీ ఏ మాయ చేసాడో ఏ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ ద్వారా ఏ విధంగా ఈ ఎన్ సీ ని ఒప్పించుకున్నాడో తెలియదు కానీ, మళ్లీ మరోసారి వర్కింగ్ అరేంజ్మెంట్ కింద ధర్మవరంకు ఉత్తర్వులు తెచ్చుకున్నాడు. అదికూడా ప్రభుత్వ బదిలీల బ్యాన్ ఉన్న సమయంలో ఇది పూర్తిగా ప్రభుత్వం నియమ నిబంధనలకు విరుద్ధం. అంతేకాదు ఈ డిఈ రాంప్రసాద్‌పై ఏకంగా కౌన్సిల్లోనే సాక్షాత్ ఎంపీ రంగయ్య అత్యంత అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈయనను ప్రభుత్వానికి సరెండర్ కానీ, రిలీవ్ గాని చేయండి అని అప్పటి కమిషనర్ భాగ్యలక్ష్మి కి ఆదేశించారు. అయితే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వాస్తవంగా ధర్మవరానికి సాధారణ రిలీవ్ చేయాల్సి ఉండగా, అనంతపురం నగరపాలక సంస్థలోనే జీతం ఇచ్చేలా వర్కింగ్ అరేంజ్మెంట్ కింద తాత్కాలిక ఉత్తర్వులతో ధర్మవరానికి మార్చారు. దీంతో ఆయన అక్కడ కూడా కాలక్షేపంగా విధులు నిర్వహిస్తూ ఎంచక్కా నగరపాలక లో జీతం తీసుకుంటున్నట్లు తెలిసింది.. మరి ఎందుకు నగరపాలక కమిషనర్ మెగా స్వరూప్ ఈయన్ను రిలీవ్ చేయకుండా ఇప్పటికి కూడా ఇక్కడే జీతం ఇచ్చేలా ఉంచుకున్నారో అంతు పట్టడం లేదు. వాస్తవానికి ఈయనను ధర్మవరంకు సాధారణ బదిలీల్లో భాగంగా పూర్తిగా రిలీవ్ చేస్తే మరో డిఈ నగరపాలకకు సేవలు అందించే అవకాశం ఉంది. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే... అనంతపురం నగరపాలక సంస్థలో వాస్తవానికి 11 మంది ఏఈలు, ఆరుగురు డీఈలు ఉండాలి కానీ ఆ మేరకు సిబ్బంది లేరు. ఇప్పటికైనా కమిషనర్ ఇక్కడ జీతాలు తీసుకొని ఎక్కడో పనిచేసే అధికారులను రిలీజ్ చేయాలని పలువురు ఇంజనీర్లు కోరుకుంటున్నారు. అదేవిధంగా డిఈ సుభాష్ చంద్రబోస్ వాస్తవానికి ఈయనను ముఖ్యమంత్రి సొంత జిల్లా పులివెందులకు బదిలీ చేశారు. అయితే అక్కడికి ఈయన వెళ్లకుండా 2 నెలలు సెలవు పెట్టి, ఎంచక్క ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల బ్యాన్ ఉన్న సమయంలో నగర పాలకకు వచ్చి చేరుకున్నారు . అదికూడా రెగ్యులర్ ఆర్డర్ సుమీ. దీన్ని బట్టి చూస్తే ఏపీ ఈఎన్సీ , ఇక్కడున్న పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇలాంటి ఉద్యోగుల విషయంలో ఏ మేరకు చేయి తడుపుకుంటున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ఈ ఇద్దరి విషయంలో నగరపాలక కమిషనర్ (ఐఏఎస్) మేఘ స్వరూప్ ఏ మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సి ఉంది.

# అంతా బోగస్!!

మొదటి పేజీ తరువాయి

ఎత్తున మైనారిటీలకు పట్టాలు ఆర్టీవో ఆఫీస్ మైనారిటీ కాలేజ్ ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున డప్పు కొట్టించాడు. వీటికి సంబంధించి కలెక్టర్ భూములు మంజూరు చేశారని పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశారు. అక్కడ ఎలాంటి సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతులు కానీ ప్రభుత్వం నుంచి నిధులు కానీ రాలేదు. ఎలాంటి అనుమతులు లేకున్నా అక్కడ ఉన్న భూములను అమాంతం రేట్లు పెంచి అమ్ముకునేందుకు ఇలాంటి కుట్రకు తెర లేపారు. దీనికి సంబంధించి వారు పూర్తి ప్రణాళికతో ఈ వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసి వాటి ఆధారంగా వీటిని అమ్మేందుకు చర్యలు చేపట్టారు. సామాన్య అమాయకపు ప్రజలు వీటిని కొనుగోలు చేసి కార్యాలయాల చుట్టూ రిజిస్ట్రేషన్ కోసం తిరుగుతూ ముప్పుతిప్పలు పడాల్సి వస్తున్నదని అందరూ హెచ్చరిస్తున్నారు.

## నేడే పదవ తరగతి పరీక్షలు - ఎంఈఓ మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నేడే పదవ తరగతి పరీక్షలు మొదలవుతాయని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో పరీక్షలునిర్వహిస్తున్నామని, మూడు పరీక్ష కేంద్రాలలో 651మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 76మంది, కంపార్ట్మెంటల్ విద్యార్థులు 183 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 192 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 200మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని బెలుగుప్పలో మొత్తంగా 651 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు.

## జిల్లా కురబ యూత్ కమిటీలో బెలుగుప్ప యువత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతపురంలో స్థానిక కురుబ హాస్టల్లో ఆదివారం జిల్లా నూతన యుత్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కురుబ జిల్లా సంఘం అధ్యక్షుడు రాజహంస శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప గ్రామానికి చెందిన బెలగల్లు తిప్పే స్వామిని జిల్లా ఉపాధ్యక్షులుగా, మరియు బ్యాళ్ళ బసవరాజును జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. వీరికి నియామక పత్రాలను జిల్లా కురువ సంఘం అధ్యక్షులు చేతులమీదుగా అందించారు. వీరికి జిల్లా కమిటీలో ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానేపల్లి రహదారి పక్కనే పడేసిన చనిపోయిన కోళ్లు

### రహదారికి అడ్డంగా తిరుగుతున్న కుక్కలు.

### ఇటీవల పలు ప్రమాదాలు.



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మానేపల్లి ప్రధాన రహదారిలో జూమాకులపల్లి గేటు సమీపంలో ఉన్న కోళ్ల ఫారం లో చనిపోయిన కోళ్లను రోడ్డు పక్కనే పడేయడంతో ఆ రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతం నుండి వెలబడుతున్న దుర్వాసనకు అటువైపున వెళ్లాలంటే ప్రజలు గాని ప్రయాణికులు గానీ ద్విచక్ర వాహనదారులు గాని వాళ్ళ ఇబ్బందులకు గురవుతున్నారు. కోళ్ల ఫారం లో చనిపోయిన కోళ్లను ఆ ప్రాంతంలోనే ఓ గుంతలు తీసి అందులో వేసి మట్టిని కప్పాల్సి ఉండగా రోడ్డుకు ప్రక్కనే బహిరంగ ప్రదేశంలో పడేయడంతో అవి కుళ్ళి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయంపై ఆ ప్రాంతవాసులు అధికారులకు సమాచారం అందించిన పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు వాపోతున్నారు. కోళ్లఫారానికి సమీపంలో జూమాకులపల్లి, పులమతి, ఎం. వెంకటాపురం గ్రామాలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో ఆ గ్రామాల ప్రజలు కూడా చనిపోయిన కోళ్ల నుండి దుర్వాసన వెదజల్లుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా కోళ్ల ఫారాల నుండి తీసిన వ్యర్థాలను కూడా అప్పటికప్పుడు ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉంది. అయితే ఆ వ్యర్థాలు కూడా సమయానికి తీయకపోవడంతో కోళ్ల మరణాలు అధికమవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. చనిపోయిన కోళ్ల వల్ల వెలువడుతున్న దుర్గంధం వల్ల ప్రజలకు రోగాలు వ్యాపించే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోళ్ల ఫారాల యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఆ రహదారిన వెళుతున్న ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా చనిపోయిన కోళ్ల కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి గుంపులు గుంపులుగా కుక్కలు ఆ ప్రాంతానికి రావడంతో ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కుక్కలు ఒకదానికొకటి పోట్లాడుతూ రహదారి పైకి రావడంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల పలు ప్రమాదాలు కూడా జరిగినట్లు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇటీవల ఏకంగా కొన్ని కుక్కలు ఒక ద్విచక్ర వాహన దారిడిపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మాంసానికి అలవాటుపడ్డ కుక్కలు మేతమేయడానికి వచ్చిన గొర్రెలు, మేకలపై దాడి చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చనిపోయిన కోళ్లను రోడ్డు ప్రక్కన పడేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** సేవ చేయాలను ఉద్దేశంతోనే నందమూరి తారక రామారావు అభిమానులు మరి కొంతమంది సభ్యులు టీం పామిడి పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు స్థాపించిన సంగతి అందరికీ తెలిసినదే. కడప జిల్లా ఎర్రగుంట మండలం తిప్పలూరు గ్రామంలో అనాథ ఆశ్రమంలో అనాథలకు ఇబ్బందిగా ఉంది ట్రస్టు నడపాలైన స్థితిలో ఉన్నాము ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని పంపించారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి టీం తారక్ ట్రస్టు 300 కేజీల రైస్ ఒక నెలకు సరిపడా సరుకులు అన్నదాన కార్యక్రమం కూడా ఆదివారం చేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ మా ట్రస్ట్ కు వచ్చి సహాయం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ధన్యవాదాలతో పనిలేదు, ఈ సమాజంలో ఈ మధ్యకాలంలో ఒకరిపై ఒకరు విమర్శించుకుంటూ సహాయాలే మరిచిపోయారు. మేము సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గేట్ లో 359 ర్యాంకు సాధించిన అనంత విద్యార్థి శ్రీ చరణ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర నివాసి అయిన ఆకుల శ్రీ చరణ్ ఈ సంవత్సరం అఖిల భారత గేట్ ఇంజనీరింగ్ పరీక్షలో 359వ ర్యాంక్ సాధించారు. ప్రముఖ ట్రావెల్స్ సంస్థ మునిరత్నం ట్రావెల్స్ అధినేత మునిరత్నం శ్రీనివాసులు కు శ్రీ చరణ్ మేనల్లుడు అవుతారు. తల్లిదండ్రులు రాధాదేవి, డాక్టర్ రత్నకుమార్ కృషి , ప్రోత్సాహంతో చరణ్ పట్టుదలతో చదివారు. ఈయన ప్రత్యేకించి గేట్ మెకానికల్ విద్యార్థులకు ఇంటి వద్దనే కోచింగ్ ఇస్తూ ఇంతటి ర్యాంక్ సాధించడం విశేషం. ఇది వరకు 2019 గేట్ పరీక్షలో కూడా 255వ ర్యాంక్ సాధించారు. ఎన్ ఐ ఐ టీ సురత్కల్ నుండీ 2019వ సంవత్సరం మెకానికల్ విభాగంలో ఉత్తీర్ణులైన శ్రీ చరణ్ రెండు సార్లు సొంతంగా ఇంతటి ర్యాంక్ సాధించడం ద్వారా అతని ప్రతిభను గుర్తు చేసుకోవచ్చు. కృత్రిమ మేధ మరియు ఆర్థిక మాంద్యంతో తరచుగా ఉద్యోగాలలో కోత పడటం, యువతకు కొత్త ఉద్యోగాలు దొరకక పోవడం మనం గమనిస్తున్నాం. ఇటువంటి అస్థిర కాలంలో మంచి నిలకడ కల్గిన ఉద్యోగాలు పొందడానికి గేట్ అనేది ఉత్తమమైన మార్గం అని శ్రీ చరణ్ విశ్వసిస్తున్నారు.

# తడిసి మోపెడు...

మొదటి పేజీ తరువాయి

అంటే 54 రోజుల పాటు అభ్యర్థులు కదనరంగంలో ఉండాల్సిందే. ఈసారి ఎన్నికలలో అన్ని పార్టీలకు విజయం కంపల్సరీ కావడంతో కరెన్సీ కష్టాలు తప్పేలా లేవు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం ప్రత్యేకమే. అక్కడి పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎన్నికల వ్యయంలో కూడా ఆయా నియోజకవర్గాల్లో వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. ఓటుకు నోటు విషయం అటుంచితే.. 54 రోజులపాటు పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రచారానికొచ్చే జనాలను మెయింటెన్ చేయడం అంత ఈజీ కాదు. ఖర్చులన్నీ తడిసి మోపెడవుతున్నాయి. ఓ పక్క సీటు కన్ఫామ్ అయిందన్న ఆనందం.. మరొకక్క పోలింగ్ డే ఆలస్యమైందన్న ఆందోళన అభ్యర్థుల్లో కనిపిస్తోంది. 54 రోజులపాటు వీరందరినీ మెయింటైన్ చేయాలంటే భోషాణాలు భోజనాలకే (మధ్య మధ్యలో నాన్ వెజ్, మూడు పూటల భోజనాలు, టిఫిన్లు, కాఫీలు టీలు, వేసవి కావడంతో వాటర్ ప్యాకెట్లు వాటర్ బాటిళ్లు షరబత్తులు జూసులు) ఖాళీ అవుతాయి.. ఇక డబ్బు, మద్యం పంపిణీ, రవాణా వాహనాల ఖర్చులు ఎలా చేయాలని జేబులు తడుముకుంటున్నారు. లెక్కకు మించి అప్పులు చేయాల్సి వస్తుందని సన్నిహితుల వద్ద వాపోతున్నారు. 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు రోజుకు కనీసం రూ. 10 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు చేతి చమురు విడగనుంది. ఏదేమైనా ఉమ్మడి అనంత జిల్లాలో అభ్యర్థులకు 2024 సార్వత్రిక ఎన్నికలు తీవ్ర ఆర్థిక భారాన్ని తీసుకొచ్చాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

CUB
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జొన్నా ఐరన్ మార్ట్ ఎదుట, అనంతపురము-515 001.
ఫోన్ :08554-279777, సెల్ :9396643830, ఇ-మెయిల్ ఐడి : cub179@cityunionbank.in

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ తెల్పిన రుణగ్రహీతలు మా శాఖ నుండి బంగారు ఆభరణాల రుణాలు పొందియున్నారు. వాటి యొక్క వివరాలు దిగువ తెలుపబడినవి. సదరు ఖాతాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన యెడల ఖాతాల యొక్క ముగింపును కోరుతూ ఈ వ్యక్తులకు నోటీసులు జారీ చేయబడినవి. మేము విజ్ఞప్తి చేసినప్పటికీ దిగువ తెల్పిన బంగారు ఆభరణాల రుణఖాతాలు మూసివేయబడలేదు మరియు తనఖా ఉంచిన ఆభరణాలు విడిపించుకోబడలేదు. అందువలన ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీతలు వెంటనే సదరు ఖాతాలను మూసివేయవలసినదిగా సలహా ఇవ్వడమైనది. లేని యెడల సంబంధిత రుణఖాతాల కొరకు హామీగా బ్యాంకునకు తనఖా ఉంచిన ఆభరణాలు 22-03-2024 మ॥ 3-00 గం॥ల వద్ద లేదా బ్యాంకునకు అనువైన ఏదేని ఇతర తేదీలలో దాని ఆవరణం వద్ద శాఖచే బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. మరియు ఇందుకు సంబంధించి పోస్టేజి, పత్రికా ప్రచురణ & ఇతర వివిధ రకాల వ్యయాలతో కలిపి ఏమైనా ఉంటే వాటితో పాటు వ్యయాలతో ఖాతాకు చార్జీ చేయబడిన వడ్డీతో సహా పూర్తి మొత్తం వసూలు చేయబడుతుంది. ఒక వేళ రుణగ్రహీత మరణించిన సందర్భంలో రుణగ్రహీత యొక్క చట్టబద్ధ వారసుల కొరకు కూడా వర్తిస్తుందని తెలియజేయడమైనది. అంతే కాకుండా బకాయి ఖాతాల యొక్క ముగింపు కొరకు ఈ రోజు వరకు రిమైండర్ల యొక్క నోటీసు స్వీకరించని అటువంటి రుణగ్రహీతకు కూడా ఇది వర్తిస్తుంది.

వేలం నిర్వహణ యొక్క అమ్మకపు ప్రక్రియ నుండి ఏదేని మిగులు మొత్తము అందుబాటులో ఉన్న సందర్భంలో రుణగ్రహీత లేదా గ్యారంటారుచే బ్యాంకునకు చెల్లించాల్సిన ఇతర బకాయిల నిమిత్తం అది సర్దుబాటు చేయబడుతుంది. ఆభరణాల యొక్క అమ్మకపు విలువ లేదా మరే ఇతర కారణాల వలన బంగారు ఆభరణాల రుణఖాతా బకాయికి తక్కువ ఉంటే ఖాతా ముగింపునకు ఏదేని తక్కువ ఉన్న విషయంలో రుణమొత్తాలు రాబట్టుకొనుటకు రుణగ్రహీత మరియు / లేదా గ్యారంటారుపై సరైన న్యాయపరమైన చర్యలు చేపట్టబడుతాయి. ఈ నోటీసు అందజేయబడిన తరువాత ఖాతాలో ఏదేని భాగం చెల్లింపు విషయంలో మరియు ఇంకనూ మూసి వేయునట్లు అయితే బ్యాంక్ వారు అటువంటి ఆభరణాలు వేలం వేయుటకు హక్కు కలిగి ఉన్నారు.

ఇంకనూ తెలియజేయునది ఏమనగా జెవెల్ ఖాతాల యొక్క కొన్ని ఆభరణాల యొక్క వేలం నుండి నిలుపు హక్కు బ్యాంకునకు కలదు మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని రద్దుచేయు/వాయిదావేయు పూర్తి హక్కు బ్యాంకునకు కలదు.

| క్రమ సంఖ్య | ఆభరణముల రుణం నెం & అమౌంట్ | వినియోగించుకున్న రుణ తేది | రుణగ్రహీత పేరు & చిరునామా | ఆభరణముల బరువు గ్రా.లలో |
|---|---|---|---|---|
| 1. | 502112050002621 రూ. 9,34,000/- | 17-03-2023 | చౌదరి యస్.వి. నెం. 3-214-1, తపోవనం, అనంతపురము. | 268.7 |
| 2. | 502112050002623 రూ. 8,87,000/- | 17-03-2023 | ఉషదేవి యస్. నెం. 3-214-1, తపోవనం, అనంతపురము. | 265.4 |

గమనిక : 1. బిడ్డర్లు వారి పాన్ వివరాలను తీసుకురావలసి ఉంటుంది మరియు ఆర్‌బిఐ ప్రమాణాల ప్రకారం కెవైసి వివరాలు ఉండే విధంగా చేసుకొనవలెను. 2. విజయవంతమైన బిడ్డరు బిడ్ మొత్తాన్ని వెంటనే చెల్లించవలెను లేని యెడల ఇఎండి జప్తుచేయబడుతుంది.
ప్రదేశం : అనంతపురము
తేది: 18-03-2024
సం/- బ్రాంచ్ మేనేజర్

# రంగంలోకి దిగిన పోలీసులు

## ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల్లో విస్తృత తనిఖీలు
## నిర్వహించిన కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హులికల్లు, పాత హడగిలి గేట్ చెక్ పోస్టుల్లో తనిఖీలు చేపట్టిన డి.ఎస్.పి శ్రీనివాసులు మరియు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి అక్రమ మద్యం రవాణా, నగదు తరలింపు వంటి కార్యక్రమాలను సిసి కెమెరాలు పర్యవేక్షణలో 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి రాజకీయ పార్టీలు నడుచుకోవాలని, వ్యక్తిగతంగా నగదు తీసుకెళ్లేవారు తగిన ఆధారాలు చూపనిదే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలో గ్రూప్- 1 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 04:00 వరకు రెండు సెషన్ లలో పరీక్షలను నిర్వహించడం జరిగింద న్నారు. గ్రూప్ - 1 పరీక్షల కోసం జిల్లాలో 33 వెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల కోసం 33 మంది లైజన్ ఆఫీసర్ల (సీనియర్ జిల్లా స్థాయి అధికారులును నియమించడం జరిగిందన్నారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన మొదటి సెషన్ పరీక్షలకు 11,597 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా, 7,542 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 4,055 మంది గైర్హాజరయ్యారని, 65.03 శాతం అభ్యర్థుల హాజరు నమోదు అయిందన్నారు. మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 04:00 వరకు నిర్వహించిన రెండో సెషన్ పరీక్షలకు 11,597 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా, 7,459 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 4,138 మంది గైర్హాజరయ్యారని, 64.32 శాతం అభ్యర్థుల హాజరు నమోదు అయిందన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### ఆర్జెడిని మర్యాదపూర్వకంగా
# కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆర్జెడి రాఘవరెడ్డిని ఏపీటీఎఫ్ నాయకులు ఆదివారం స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతి పరీక్షల అబ్జర్వర్ అయిన ఆర్జెడీకి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఫెడరేషన్ పక్షాన పలు సమస్యలను తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఆర్జెడి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు సత్యప్రసాద్, జిల్లా కార్య వర్గ సభ్యులు శ్రీనివాస్ నాయక్, నాగార్జున రెడ్డి రామకృష్ణ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మూర్చ వ్యాధి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి కన్వీనర్ రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని టవర్ క్లాక్ వద్ద గల జెవివి ఆఫీసు నందు ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి ఎక్కువ సంఖ్యలో దాదాపుగా 106 మంది రోగులు పాల్గొని వైద్యం చేయించుకోవడం జరిగిందని వారన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న డా. ప్రసూన,డా హరి కిషోర్ లు వ్యాధి నయం కోసం రోగులకు వైద్యం చేయడంతో పాటు అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఇలాంటి వారు చాలా జాగ్రత్తలు పాటించాలని కూడా ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, రాధాకృష్ణ, ఎర్రిస్వామి,శివ చరణ్,నూర్ మహమ్మద్,నందకిశోర్ పాల్గొన్నారు.

### జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని
# అందరూ ఖచ్చితంగా పాటించాలి..
## ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ఈనెల 16 వ తేదీ మధ్యహ్నం నుండీ అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- అభ్యర్థులు, వారి ఏజెంట్లు, రాజకీయ పార్టీల కార్యకర్తలు 50 వేలకు మించి నగదు... రూ 10 వేల కన్నా ఎక్కువ విలువైన వస్తువులను రవాణా చేయటం నిషిద్ధం
- జిల్లాలో ప్రశాంత, పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం... అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 16 వ తేదీ మధ్యహ్నం నుండీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది అని జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ మేరకు సార్వత్రిక ఎన్నికలు-2024 జిల్లాలో ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన ఎన్నికల కృషి ప్రవర్తనా నియమావళిని అందరూ తు.చ తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో ఎంసిసి నిబంధనలను అనుసరించి ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా, స్వేచ్ఛాగా జరిగేలా కార్యాచరణ ప్రణాళికలతో కృషి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి అభ్యర్థి, రాజకీయ పార్టీ ప్రతినిధి.. ప్రశాంత వాతావరణమునకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రవర్తించాలన్నారు. సభలు, సమావేశాలు, వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొంది నిర్వహించకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినా... పాటించకపోయినా చర్యలు తప్పవు అని హెచ్చరించారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదు అని అన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్ధన స్థలాల్లో మరియు విద్యా సంస్థలలో ఎన్నికల ప్రచారం చేయకూ డదు అని తెలిపారు. అనుమతి లేకుం డా బ్యానర్లు కట్టడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం చేయ కూడదు. ఎన్నికల ప్రచారానికి వినియోగించే ప్రతీ వాహనానికి ఎన్నికల నిబంధనల ప్రకారం వెహికల్ పరిమిషన్ తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న సమయంలో.. పోటీలో ఉండే అభ్యర్థులు, వారి ఏజెంట్లు, రాజకీయ పార్టీల కార్యకర్తలు 50 వేలకు మించి నగదు, 10 వేల కన్నా ఎక్కువ విలువైన వస్తువులను రవాణా చేయటం నిషిద్ధం అని తెలిపారు. పార్టీల స్టార్ క్యాంపెయినర్లు రూ. ఒక లక్షకు మించి నగదు కలిగి ఉండకూడదు. పరిమితికి మించి నగదు రవాణా చేస్తున్న వాహనాలను కూడా ఆ నగదుతోపాటే సీజ్ చేస్తాం అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనల మేరకే పని చేయాల్సి ఉంటుంది. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాం అని తెలిపారు.

# ఖాతాదారుల నమ్మకమే అర్బన్ బ్యాంక్‌కు భరోసా..

## చైర్మన్ జేఎల్ మురళీధర్
### అట్టహాసంగా 108వ మహాజనసభ...



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నగరంలోని అర్బన్ బ్యాంక్ లో ఆదివారం 108 వ మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంక్ చైర్మన్ జె.యల్.మురళీధర్ పాలకవర్గం సభ్యులు, సిఇ.ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఏర్పడి నేటికి 16 నెలు అయిందని.. ఈ 16 నెలల కాలంలో పాలకవర్గం సిబ్బంది బ్యాంకు ఆర్థిక అభివృద్ధికి ఎంతో అందించారన్నారు. అదేవిధంగా ఈ మహాజన సభ లో రిజర్వు బ్యాంక్ వారు నియమించిన ఆడిటర్ ని ఆమోదించుట, 2024-25 వ సంవత్సరం అంచనా బడ్జెట్ ఆమోదించుట అలాగే అధ్యక్షుల వారి అనుమతి మేరకు ఇతర అంశాలను ఆమోదించారు. బ్యాంకు ఎన్పీఏ శాతం 6.19 నుండి 2.10 వరకు తగ్గించడానికి అనేక మార్గాల ద్వారా న్యాయపరమైన చర్యల ద్వారా బ్యాంకు యొక్క ఎన్పీఏ తగ్గించడంలో సఫలీకృతులమయ్యామన్నారు. ప్రస్తుతము 86 కోట్లు వున్న డిపాజిట్లను 120 కోట్లు సేకరిచాటమే లక్ష్యంగా నిర్దేశించుకొని, బ్యాంక్ ను ప్రజలలోకి మరింత చేరువ చేసి అనేక రుణములు మంజూరు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలియజేశారు. ఇది ప్రజల సొమ్ము దీనికి మేము కాపలాదారులము మాత్రమే, ప్రస్తుత కాలంలో కమర్షియల్ బ్యాంకులతో పోటీపడుత బ్యాంక్ లో నూతనంగా ఆన్లైన్ సర్వీసులు అనగా ఎటిఎం, ఆర్‌టిజి ఎస్, ఎన్ఇఎఫ్ టి సర్వీసులను అతి త్వరలో ప్రారంభించనున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సొసైటీలు అంతరిస్తున్న తరుణంలో అనంతపూర్ అర్బన్ బ్యాంక్ మాత్రం డిపాజిట్ దారుల, ఖాతాదారుల నమ్మకాన్ని చూరగొంది, ఏ బ్యాంక్ ఇవ్వనటువంటి అత్యధిక డిపాజిట్ రేటు, సత్వరమే గోల్డ్ లోను ఇతరత్రా వ్యాపార లోన్లు ఇస్తూ బ్యాంక్ ఆర్థిక అభివృద్ధితోపాటు ఖాదాదారుల ఆర్థిక అభివృద్ధి కూడా ప్రోత్సహించటంలో ముందుంటుందని చైర్మన్ మురళీధర్ పేర్కొన్నారు. అలాగే బ్యాంక్ కేవలం వ్యాపార కార్యకలాపాలే కాకుండా బ్యాంకు సిబ్బంది పాలకవర్గం సామాజిక స్పృహ ఉండాలనే ఉద్దేశంతో రక్తదాన కార్యక్రమాలు పుస్తకాల పంపిణీలు, అన్నదాన కార్యక్రమాలు ఇలా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో కూడా అర్బన్ బ్యాంక్ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ మహాజన సభ కార్యక్రమంలో ఒక నూతన ఒరవడికి నాంది పలికారు. అది ఏమంటే ఖాతాదారుల నుండి లోన్ వసూలు చేయడంలో ఎంత కఠినంగా ఉంటుందో అలాగే కచ్చితంగా బ్యాంకుకు నెలనెలా కంతులు కట్టే వారిని డిపాజిటర్లను పిలిపించి ఈ సభలో సన్మానించారు. ఇలా ఎవరైతే బ్యాంకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతారో వారికి బ్యాంక్ ఎప్పుడు వెన్నంటూ ఉంటూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వడ్డే వెంకటాద్రి, యస్. బాష, డైరెక్టర్లు జంగం శెట్టి రామాంజి నేయులు ,రొల్ల భాస్కర్, వి. జి. సుబ్రమణ్యం, బావిగడ్డ రమణయ్య, మాగిశెట్టి చంద్రశేఖర్,చింత భాస్కర్, బ్యాంక్ సీఈవో యం.విజయభాస్కర్, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు, ఋణగ్రస్తులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

### వైభవంగా గవి మఠం పీఠాధిపతుల...
# అడ్డ పల్లకి గ్రామోత్సవం

## పురవీధుల వెంబడి ఊరేగిన పీఠాధిపతులు
### ప్రత్యేక ఆకర్షణగా కళాకారుల నృత్యాలు, విశేష వేషధారణలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీగవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన అడ్డ పల్లకి గ్రామోత్సవం ఆదివారం ఉదయం వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని బూదగవి గ్రామం లో ఉన్న మూలమఠం నుంచి ఉరవకొండ లోని వెలిగొండ రహదారిలో ఉన్న విడిది మంటపానికి పీఠాధిపతులను గవి మఠం సిబ్బంది తీసుకొచ్చారు. అడ్డ పల్లకి గ్రామోత్సవానికి ఒక రోజు ముందు బూదగవి మూలమఠం లో పీఠాధిపతులు బస చేయడం ఆనవాయితీ . ఉదయాన్నే విడదీ మంటపానికి చేరిన పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములను గవి మఠం సహాయ కమిషనర్ చిట్టెమ్మ, అర్చకులు విరుపాక్షి ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఆచరించారు. తదుపరి సహాయ కమిషనర్ పీఠాధిపతులను ప్రత్యేక పల్లకిలో కూర్చోబెట్టి ఆయన కాలికి బంగారు గండ పెండేరాన్ని తొడిగారు. అక్కడి నుంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాలయంలో స్వామి వారిని గవి మఠం వరకు ఊరేగించారు. పీఠాధిపతుల దర్శనార్థం భక్తులు రోడ్డు పొడవునా బారులు తీరారు. స్వామిని దర్శించుకుని ఆయన ఆశీర్వచనం పొందారు. సాంప్రదాయ కళాకారుల నృత్యాలు, విశేష వేషధారణలు గ్రామోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉరవకొండ వారు ప్రదర్శించిన దబర్ గొడుగులు , విశిష్ట కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సనప వారు ప్రదర్శించిన ఉరుములు ఉత్సవాల్లో ప్రత్యేకతను చాటుకున్నాయి. అడ్డ పల్లకి గ్రామోత్సవంలో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవం గవి మఠం సంస్థానానికి చేరడంతో అడ్డ పల్లకి మహోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో గవి మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతి కళ్యాణి స్వామి, ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం ప్రతినిధులు పెద్ద వీరప్ప, పాల్తూరు శంకర్, ఎంపీ.మల్లికార్జున, గవి మఠం సిబ్బంది నారాయణస్వామి, మధు, రఘు రాములు, వెంకటేశులు, కరిబసీ, గణేష్, ప్రత్యేక సిబ్బంది శంకర్, గోపి, వందలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి 10వ తరగతి పరీక్షలు : ఎంఈఓ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనుండగా పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ట్లు ఎంఈఓ రమణప్ప తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. సుమారు 790 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకా నున్నారన్నారు. విద్యా ర్థులు ఎటువంటి ఆందోళనకు గురికా కుండా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాల న్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సదుపాయం, తాగునీటి సౌకర్యం, పాఠశాల ఆవరణ సమీపాన ఇటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## టెన్త్ క్వశ్చన్ పేపర్ డిజిటలైజేషన్.. క్యూఆర్ కోడ్‌తో లీకేజీకి నో చాన్స్..

**– ప్రశ్న పత్రం లీకైతే ఎక్కడ జరిగిందని క్షణాల్లో సమాచారం...**

**– ఏసీ గోవింద నాయక్**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నేటి నుంచి ప్రారంభం కానున పదవ తరగతి పరీక్షలను ఎంతో పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఏసీ గోవింద నాయక్ మేజర్ న్యూస్ ( సూర్య) కు తెలిపారు. ఈసారి ఎంతో పటిష్టంగా సాంకేతికతను అందిపుచ్చుకొని టెన్త్ క్వశ్చన్ పేపర్ ను డిజిటలైజేషన్ చేశామన్నారు. ప్రతి ప్రశ్నపత్రంపై క్యూఆర్ కోడ్ ఉండడంవల్ల లీకేజీకి ఛాన్స్ లేదన్నారు. ఫిజిక్స్, నేచురల్ సైన్స్ వేరువేరుగా మొత్తం ఏడు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఎక్కడైనా ప్రశ్న పత్రం లీక్ అయితే క్షణాల్లో ఆ సమాచారం ఎక్కడ ఏ పరీక్షా గది నుంచి లీక్ అయిందన్న విషయాలు స్పష్టంగా తెలుస్తాయన్నారు. దీంతో ఈసారి ప్రశ్నాపత్రం లీక్ కు చెక్ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. మార్చి 31వ తేదీ నుండి జరిగే పదో తరగతి పరీక్షల మూల్యాంకనం ఏప్రిల్ 8వ తేదీతో ముగుస్తుందన్నారు. విద్యార్థులు పరీక్షలను బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఏసి గోవింద నాయక్ కోరారు.

## భూపసముద్రంలో 'బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ'



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామ పంచాయతీ భూపసముద్రం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" అలాగే యువ నాయకుడు యువ కిషోర్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ప్రారంభించిన శంఖారావం కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటిలో ప్రతి మహిళకు శంఖారావం కార్యక్రమాన్ని సూపర్ 6పథకాలను డెమో ద్వారా ప్రజలకు వివరించడమైనది. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నంజిరెడ్డి, 251 బూత్ ఇంచార్జ్ రవీంద్రారెడ్డి, 20 యూనిట్ ఇంచార్జ్ వివన్ గంగప్ప, శ్రీరామప్ప, క్రిష్టప్ప, గొల్ల అశ్వర్థప్ప పాల్గొనడం జరిగింది. ఈ బూత్ నందు 291కుటుంబాలు వుండగా 210కుటుంబాలు సర్వే పూర్తి అయినాయని తెలియజేశారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో మహిళామణుల కృషి అమోఘం

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవ సంఘం ఏర్పడి ఏడాది పూర్తయిన సంద ర్భంగా ఆదివారం పట్టణ ములోని ఏ.పి.ఎన్జీవో ఆఫీసునందు అంతర్జా తీయ మహిళా దినోత్సవం ను పునస్కరిం చుకుని ఉత్తమ మహిళలను, సీనియర్ సిటిజన్లను బలిజ సంఘం నాయకులు సి.రమేష్ బాబు, డి.శ్రీ నివాసులు ఘనంగా సన్మానించినారు. సమాజంలో విద్యార్థుల అభ్యున్నతికి, పిల్లల పురోగతికి మహిళల పాత్ర అద్వి తీయమైనదని హరి మోహన్ తెలిపారు. ఉపాధ్యాయు రాలిగా విశిష్టమైన సేవలందించి, విద్యార్థులకు అండగా నిలుస్తున్న బూరగపల్లి ఉపా ధ్యాయురాలు దుర్గం క్రిష్ణవేణి సేవలను వక్తలు కొనియాడారు. క్రిష్ణవేణికి శాలువా, పూలహారం తో సన్మా నించారు. టీచర్లు శ్రీవాణి, ప్రసన్న లక్ష్మీ, మహిళ కండక్టరు జయలక్ష్మీ సీనియర్ సిటిజన్లు రిటైర్డు డిప్యూటి కలెక్టరు అశ్వర్థ నారాయణ, రిటైర్డు



టీచర్లు అంగజాల ఈశ్వర య్య, పిడుగు నరసింహులును సంఘ ము నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకు లు బైరిశెట్టి, కుటాల లక్ష్మన్న, చింతా శ్రీనివాసులు, జనార్ధన, రవి,పసు పులేటి సురేష్, రమేష్, ఉత్తప్ప, నరేష్ పాల్గొన్నారు.

## పథకాలు అందింటే వైయస్సార్ పార్టీకి ఓటు వేయండి : వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు





**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు మీకు అంది ఉంటే వైయస్సార్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే బిఎస్ మక్బుల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ లు ప్రజలను కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం ప్రచారం నిర్వ హిస్తున్న కదిరి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలకు గ్రామాలలో విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం మండల పరిధిలోని మేకల చెరువు గ్రామపంచా యతీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మహిళలు అడుగడుగునా హారతులు పట్టి, పూలమాలలతో స్వాగతం చెబుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అభ్యర్థి మాట్లా డుతూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలనే అభ్య ర్థన కంటే ముందే గ్రామస్తులు జగనన్నకే మా ఓటు అంటూ బదిలిస్తున్న వారి ఆద రాభిమానాలు చూస్తుం టే రాష్ట్ర ప్రజలకు జగనన్న అందించిన సంక్షేమం చేసిన అభివృద్ధి వారి కళ్ళల్లో కనబడుతోం దన్నారు. అదేవిధంగా కులం చూడం, మతం చూ డం, ప్రాంతం చూడం అంటూ రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షే మాన్ని పంచిపెడు తున్న జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిని చేయాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి.ఎస్ మక్బూల్ అనే నాకు, హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షు లు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రంగారెడ్డి, మేకల చెరువు సర్పంచ్ సరిత హరి ప్రసాద్ రెడ్డి గూటిబైల్ సర్పంచ్ విష్ణుమూర్తి , శామీర్ , సుభహాన్ ,అల్లా బకా స్, ప్రకాష్ సిద్ధారెడ్డి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ రెండవ మహాసభలు ఆదివారం నిర్వ హించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ హాజరయ్యారు. ఈ మహాసభ లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన హామీల్లో భాగంగా సెంట్రల్ యూనివర్సిటీని అనంతపురం జిల్లాకు కేటాయిం చారని ఈ యూనివర్సిటీ మంజూరు చేసి పది సంవత్సరాలు కావస్తున్న సొంత భవనాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. బుక్కరాయసముద్రంలోని జంతలూరు వద్ద కేవలం శిలాఫలకానికి మాత్రమే పరిమితమైన సెంట్రల్ యూనివర్సిటీ ప్రభుత్వాలు మారుతున్న కూడా పాలకులు పట్టించుకోలేదని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి దాదాపు ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్న అసౌకర్యాల మధ్య చదువులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్నటువంటి మోడీ ప్రభుత్వం విద్య పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. క్యాంపస్ ప్రైవేటు కాలేజీల్లో నిర్వహిస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం గా ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో అనేక ఉద్యమాలను నిర్వహిస్తోందని ఇందులో భాగంగానే మెరుగైన, నాణ్యమైన భోజనం కల్పించాలని నిరసన వ్యక్తం చేసిన కారణంగా నిర్దాక్షిణ్యంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులను నెలరోజుల పాటు సస్పెండ్ చేశారని అయినా కూడా ఎక్కడా తగ్గకుండా సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం చేస్తున్నదని అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యూనివర్సిటీ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అలుపెరుగని పోరాటం ఒక ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విసీలుగా ఆర్ఎస్ఎస్ కు చెందిన వ్యక్తులను నియమించిన అలుపెరగని పోరాటం చేస్తూ విసీల మెడలు వంచి సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎస్ఎఫ్ఐ పాటుపడుతుందని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 21 మందితో ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీని ఎన్నుకున్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా జినిత్ లాల్, అధ్యక్షునిగా బాబు రాజ్, ఉపాధ్యక్షులుగా తీర్థా, సూర్యవంశీ, సహాయ కార్యదర్శులుగా అభిషేక్, వంశీని ఏకగ్రీవంగా మహాసభ ద్వారా ఎన్నుకున్నారు. ఎన్నుకున్న నాయకత్వం భవిష్యత్తులో సెంట్రల్ యూనివర్సిటీ మౌలిక సదుపాయాల కల్పనకై మరియు విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు.

## ఎమ్మెల్యే అనంతకు రుద్రంపేట వైసిపి నాయకుల శుభాకాంక్షలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంత వెంకట్రామిరెడ్డి ని పార్టీ అధిష్టానం ప్రకటించడంతో అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపం చాయతీ సర్పంచ్ భర్త కె. ఆదినారాయణనాయక్,స్థానిక నాయకు లు సుధాకర్, అక్కులప్ప, నాగరాజు, వెంకట రామిరెడ్డి, చెన్నారెడ్డిలు ఆదివారం పుష్పగుచ్చారు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి గెలిచినప్పటి నుంచి అర్బన్ నియోజకవర్గంలోని 50 డివిజన్లుతోపాటు నాలుగు గ్రామ పంచాయి తీలను అభివృద్ధి బాటలో నడిపించిన విషయంను సిఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి గురించి మళ్ళీ రెండోసారి అనంత అర్బన్ ఎమ్మె ల్యే టికెట్ను అనంత వెంకటరామిరెడ్డికి కేటాయించడం జరిగిందనీ తెలిపారు. రెండోసారి ఎమ్మెల్యే టికెట్ పొందిన అనంత వెంకట రామిరెడ్డిని కలసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం..



**కదిరి, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలోని ఆల్విన్ కాలనీ కి చెందిన రవీంద్ర నాయక్ కుమారుడు డేనియల్ నాయక్ చిత్తూరు అపోలో మెడికల్ కాలేజ్ నందు వైద్య విద్యను అభ్యసిస్తు న్నాడు. ఆ విద్యార్థికి ఆదివారం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేసినట్లు సంస్థ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. పై ఆర్థిక సాయంను దాత రాధిక క్యాథ్యం, శ్రావణ లో అందించడం జరిగిం దన్నారు. కార్యక్ర మంలో ట్రస్ట్ మేనేజింగ్ లక్ష్మీదేవి, నరసింహు లు నాయక్, శంకర్ నాయక్, రమణ నాయక్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ కేంద్రాలలో గాని, ఎన్నికల కు సంబంధించినటువంటి విధులలో గల ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిక్ సర్వే లైన్స్ వీడియో సర్వే లెన్స్ సంబంధించిన వారు తమ విధులను నిర్వర్తిస్తూ, ఎన్నికల నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పైకి సంబంధించిన వారు ఆదివారము నుంచే (17/3/2024) తమ విధులను కొనసాగించాలని వారు ఆదేశించారు. వాహనాలను తనిఖీలు చేస్తూ నగదు బయటపడితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రస్తుతం ఎన్నికల విధులలో ఉన్న 36 మంది ఎన్నికలు సజావుగా నడిచేలా అందరూ తమ సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. గతంలోనే కలెక్టర్ అండ్ జె సి ఆధ్వర్యంలో వీటికి సంబంధించిన శిక్షణా తరగతులను ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు. ఎన్నికల విషయంలో ఫిర్యాదులను కాల్ సెంటర్ నెంబర్ 1950 ప్రజలు ఎవరైనా కూడా చేయవచ్చునని, వచ్చిన ఫిర్యాదును వెనువెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా యాప్ సవిధా, సి. విజర్ యాపులను కూడా ఉపయోగించుకొని ఫిర్యాదులు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్ బాబు, ఎన్నికల ఉప తహశీల్దార్ షణ్ముఖ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయ నాయకులతో అత్యవసర సమావేశం :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల్లో పాటించవలసిన విధి విధానాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించడం జరిగింది. ఎన్నికల కోడ్ ఉన్నందున ఇండ్ల వద్ద గాని వాణిజ్య సముదాయాల వద్ద గాని తమ పార్టీలకు సంబంధించిన ప్రచార సాధనాలను స్వచ్ఛందంగా తొలగించాలని తెలిపారు. అదేవిధంగా గోడలపై పార్టీకి సంబంధించిన ప్రకటనలు కూడా వెనువెంటనే తొలగించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ను ఉల్లంఘించిన వారికి ఎన్నికల సంఘం అధికారుల తరపున కఠిన చర్యలు కూడా తీసుకోబడుతుందని వారు తెలిపారు. కావున ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సంఘం ప్రకటించిన విధి విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాముకుమార్, ఏవో రమేష్ బాబు, ఎన్నికల ఉప తాసిల్దార్ షణ్ముఖ యాదవ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో మూలమఠం.. పట్టించుకోని గవి మఠం అధికారులు

**-పీఠాధిపతులను నిలదీసిన బూదగవి గ్రామస్తులు**



**ఉరవకొండ,మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠానికి చెందిన బూదగవి మూలమఠం శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తున్నా దేవదాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, కనీస మరమ్మత్తులు చేపట్టాలని బూదగవి గ్రామస్తులు ఎన్నోసార్లు గవి మఠం సహాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఆమె ససేమిరా అంటున్నారని, తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. గవి మఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా అడ్డ పల్లకి మహోత్సవాన్ని పురస్కరించుకొని బూదగవి మూలమటంలో బస చేసిన పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములను ఆదివారం ఉదయం స్థానికులు అడ్డుకొని నిలదీశారు. గ్రామంలోని మూలమఠం శిథిలావస్థకు చేరిందని, మరమ్మత్తు పనులు చేపట్టాలని సహాయ కమీషనరకు తెలిపినా ఆమెలో కనీస చలనం లేకపోవడం తమకు ఎంతో ఆవేదన కలిగించిందని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది అడ్డ పల్లకి మహోత్సవానికి ఒకరోజు ముందు పీఠాధిపతులు మూలమఠం లో బసవ చేస్తారని , అలాంటి మఠం అసౌకర్యాలకు నిలయంగా మారిందని, కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మూలమఠంలో కనీసం స్నానపు గది లేదని, ప్రహరీ గోడ శిథిలమైందని, చిన్నపాటి వర్షం కురిస్తే మఠం తడసి ముద్దవుతోందని తెలిపారు. రూ కోట్లల్లో ఆస్తులున్న గవి మఠం సంస్థానం సంబంధిత మూలమఠం రిపేరీ పనుల చేసేందుకు చిన్నపాటి నిధులను కూడా ఖర్చు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరమ్మత్తులు చేస్తామని హామీ ఇస్తే గాని పీఠాధిపతులను కదలనిచ్చే పరిస్థితి లేదని భీష్మించారు. విషయం తెలిసిన గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్ అక్కడికి చేరుకొని గ్రామస్తులతో చర్చించి వారిని సముదాయించారు. బ్రహ్మోత్సవాల అనంతరం మూలమఠం మరమ్మత్తు పనులు చేపడతామని, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సత్వర చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సమ్మతించారు. తదుపరి పీఠాధిపతులను అడ్డ పల్లకి మహోత్సవానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణి స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆ స్థలం ఎవరికి సంబంధించినది కాదు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్నటువంటి ఏడు సెంట్లు సంఘం దండోరా కార్యాలయానికి ఇచ్చారని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వినతి పత్రం స్థలం ఇచ్చారని కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి రామచంద్ర చుక్కల సూరి రజాక్ పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ స్థలం రెడ్డి చావడికి సంబంధించినది కానీ ఈ స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించాలని గతంలో పనిచేసినటువంటి కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించారని ఉద్దేశంతోనే ఏం చేశా మీ తప్ప దీనిలో ఎవరు ఉద్దేశంతో ఇక్కడ కాంప్లెక్స్ ప్రజలకు ఉపయోగ కోసమే ఆస్పత్రి ప్రహరీ గోడ కట్టడానికే ఉపయోగించుకుంటారు గాని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేసి కాంప్లెక్స్ కట్టుకొని బాడుగులకు ఇస్తానని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ దండోరా సంఘం నాయకులకు ఎక్కడైనా స్థలం కేటాయించినట్లు దారాలు ఉంటే తీసుకొని అధికారి దగ్గరకు వెళ్తే మీకు న్యాయం జరుగుతుంది కానీ లేనిపోని నిందలు వేయకండి, మా ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఏ పని చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నడుచుకొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండేటట్లు చాలా సందర్భాల్లో తెలియజేశారు. మీకే కాదు మాకు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒక భగవంతునితో సమానం కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేయకండి. ఇప్పటికైనా మీకు స్థలం గురించి సంబంధిత పత్రాలు ఉంటే తీసుకొని వస్తే మీతో పాటు కూడా మీకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయ వెంకటరాముడు, సలేహ, బాలకృష్ణ, నరసింహ, గొర్ల సుంకన్న, సురేంద్ర, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

**- ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో గ్రామీణ పట్టణ ప్రాంతాల నుంచి పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ సంస్థ ఉచిత ప్రయాణ సౌకర్యమును కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులు బస్సులో కండక్టర్కు హాల్ టికెట్ చూపించి ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఆర్టీసీ డిపో డ్రైవర్లు, కండక్టర్లకు కూడా పై సూచనలు తెలియజేశామని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు వారి నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు. ఏ బస్సులోనైనా పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థిని బస్సులో ఎక్కించుకోకపోయినా, చార్జీ వేసిన తమకు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. కావున విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాసి, మంచి ప్రతిభను ఘనపరచాలని వారు తెలిపారు.

## రాజకీయ పోస్టర్లు, ఫ్లెక్సీల తొలగింపు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో శనివారం సాయంత్రం నుంచి ఎన్నికల కోడు అమల్లోకి రావడం జరిగినది. అందులో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి మరియు ఎంపీడీవో గోరంట్ల వారి సిబ్బంది, మండల మెజిస్ట్రేట్ మరియు తహశీల్దార్ వారి సిబ్బందితో కలిసి గోరంట్ల మండలంలోని అన్ని గ్రామాలలో రాజకీయ పార్టీలకు సంబంధించినటువంటి రాజకీయ పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించడం జరిగినది. అందులో భాగంగా ఆదివారం గౌరవ సబ్ కలెక్టర్ పెనుగొండ వారు కూడా గోరంట్ల మండలం ను తనిఖీ చేసి మిగిలిన వాల్ పోస్టర్లు ఫ్లెక్సీలు తొలగించవలసిందిగా ఆదేశించడం జరిగినది. అలాగే వాటిని తొలగించడం కూడా జరిగినది. అదేవిధంగా రాబోవు 24 గంటల లోపల మండలంలో ఎక్కడా కూడా రాజకీయ పార్టీలకు సంబంధించినటువంటి ఫ్లెక్సీలు బ్యానర్లు, ఫోటోలు ఉండకూడదు కావున ప్రజలు మరియు రాజకీయ నాయకులు కూడా స్వచ్ఛందంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు బ్యానర్లు మరియు వాల్ పోస్టర్స్ తొలగించవలసిందిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి మరియు ఎంపీడీవో, మండల మెజిస్ట్రేట్ తహశీల్దార్ ఆదేశించడం జరిగినది.

## ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సంజయ్ నగర్లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల ఆదివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత సిద్ధ ఆయుర్వేద యోగ వైద్య శిబిరము నాకు విశేష స్పందన రావడం జరిగిందని సేవా భారతి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ధర్మవరయ తిరుమలేశు , నరేష్ బాబు, దాసరి రామన్న, రవీంద్ర దాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్షవాతమునకు ప్రత్యేక వైద్య నిపుణుల సలహా సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని ఈ శిబిరంలో 55 మంది రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో వెన్నెముక నొప్పి, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, భుజాల నొప్పులు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, లివర్, గాల్ బ్లాడర్, కిడ్నీ సమస్యలు, కడుపునొప్పి, వినికిడి లోపం లాంటివి సమస్యలకు వైద్య చికిత్సలను అందించామని తెలిపారు. ప్రముఖ ఆర్తోనీరో ఆకిపచ్చర్ హైదరాబాద్- డాక్టర్ గురూజీ జై శ్రీరామ్ జై ఉచిత చికిత్స ద్వారా రోగాలను వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాన్ని ఆదుకున్న తారక్ చేయుట ట్రస్ట్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తారక్ చేయిత ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజలతో పాటు అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల వద్ద కూడా మంచి మన్ననలు పొందుతూ తమ సేవలను విస్తృతం చేసు కుంటోంది. ఇందులో భాగంగా అనంతపురంలో నివసిస్తున్న అంజి అనే ఓ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటినుంచి ఆ కుటుంబం తినడానికి తిండి లేక, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ వస్తోంది. ఈ సమాచారాన్ని అక్కడ ఉన్న స్థానికులు తారక్ చేయుట ట్రస్టుకు తెలియజేశారు. స్పందించిన తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకులు రామంజి హుటాహుటిన తన బృందంతో కలిసి అనంతపురంకి వెళ్లి ఆ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందివ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి ఆ కుటుంబ బాధితులు ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

## బెలుగుప్ప మండలం కరువు మండలంగా ప్రకటన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో రబీతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు మండల అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాసులు, ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి డైరెక్టర్లు నక్కలపల్లి ముత్యాల రెడ్డి, ఆవులన్న నారాయణస్వామి, గంగవరం నరసింహప్ప, దుద్దేకుంట ఎర్రి స్వామి కాలువపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాయకుల ఇంటికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**అగలి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆదివారం అగలి మండలంలో పర్యటిస్తూ తెదేపా నాయకుల ఇంటింటికి వెళ్లి తన కుమారు డు డాక్టర్ సునీల్ కుమార్ ను గెలిపించాలని నాయకులను కోరారు. అగలి లోని ఆర్కే కళ్యాణమంటపంలో నందరాజనపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు జయన్న కూతురు వివాహానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆగలి గ్రామంలో పాత్రికేయు డు శివప్ప , మాజీ కన్వీనర్ షౌకత్, డొక్కల పల్లి గ్రామంలో కన్వీనర్ కుమారస్వామి, మాజీ సర్పంచ్ శివకుమార్,నంది,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,సన్నప్ప, ఇనగలూరు నాగరాజు, తోనసనపల్లి తిప్పేస్వామి, టైలర్ కిట్టప్పలను కలసి తన కుమారుడు డాక్టర్ సునీల్ కుమార్ గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇరిగేపల్లి సర్పంచ్ ముకుందప్ప, సింగిల్ విండో మాజీ అద్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లింగన్న తదితరులను కలసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాండురంగప్ప, మాజీ కన్వీనర్ గోవిందప్ప, మాజీ సర్పంచ్ శివలింగప్ప, కంబన్న, ఎంపీటీసీ నాగోజి, అలీ ఖాన్, చిదానందప్ప, వార్డ్ మెంబర్ ఉమేష్,మల్లేష్ లింగన్న, క్యాతప్ప, బొమ్మరసనపల్లి మంజునాథ్ మాజీ డీలర్ బాలకృష్ణ, అశోక్, భోజే గౌడ వారి వెంట ఉన్నారు.

## మాజీ మంత్రి పల్లె పర్యటన..

**నల్లమాడ, మేజర్ న్యూస్ :**నల్లమాడ మండలం పరిధి లోని వంకర కుంట పంచాయతీ లోని సోమవారం నేడు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభిం చనున్నట్లు మండల కన్వీనర్ శంకర్ బుట్టి నాగభూషణ్ నాయు డు, సలాం ఖాన్, బాబావలి, తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నల్లమా డ మండలం తెలుగు దేశం పార్టీ, జనసేన మరియు బిజెపి నాయ కులు, కార్యకర్తలు, మహిళలు, అభిమా నులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

**ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్:** నేటి నుండి జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి-2 రమణ తెలిపారు. మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పా టు చేశామని, అందు లో 1100 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తారని వారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేశామన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం12. 45 వరకు పరీక్షలు ఉంటా య న్నారు. విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు. పరీక్ష ల్లో ఎలాంటి సమస్య లు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహిం చాలని, జిల్లా అధికా రుల ఆదేశాల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామ న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి నాలుగు సెంటర్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జడ్పీ హైస్కూల్ ఒడిసి, శ్రీ విజ్ఞాన్, జీవనజ్యోతి, అలాగే విజ్ఞాన్ పాఠ శాలను సెంటర్లుగా ఏర్పాటు చేశామన్నా రు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఎంపీడీవో

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను అందరూ పాటించాలని, నిబం ధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి తెలిపారు.ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మం డలంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన రాజ కీయ నాయకుల విగ్రహాలు కనిపించ కుండా తాత్కాలికంగా ముసుగులు వేయడం జరిగిందన్నారు. కార్యాలయాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన పోస్టర్లు, నోటీసులు తొలగించడం జరిగిందన్నారు. అన్ని పంచాయితీ కార్యాల యాలు పరిశీలించి సిబ్బందికి తమ సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించిన తమ దృష్టికి తేవాలన్నారు. ప్రశాంత ఎన్నికల కార్యక్రమానికి అధికా రులు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల స్వర్గీయ నందమూరి తారక రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా లకు ముసుగు ఏర్పాటు చేశారు.



## గెలుపే లక్ష్యంగా పని చేసుకుపోదాం : మాజీ ఎమ్మెల్యే ఈరన్న

**మడకశిర మేజర్ న్యూస్ :** పార్టీలో దూరంగా వుంటున్న పాత కాపులను కలుపుకొంటూ, పాలక పార్టీ పాలనతో విసి వేసారి ఇంటి పట్టున వైకాపా శ్రేణులను పార్టీలోకి స్వాగతిస్తూ చేర్చుకొని నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకుని టిడిపి జండా రెపరెప లాడించుకుం దామని మాజీ ఎమ్మెల్యే ఈరన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయతీకి చెందిన ఎగువ అచ్చంపల్లి, మరువపల్లి, గ్రామాలకు చెందిన వైసీపీ శ్రేణులు కోటి నాయక్ ,లక్ష్మీ నాయక్ ,రాజునాయక్ ,శ్రీరామ నాయక్ ,మాజీ వార్డ్ మెంబర్ యల్లప్ప తదితర 10 కుటుంబాలుతెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ పేరాయించిన వచ్చిన శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే ఈరన్న పసుపు కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ భవిష్యత్తు కూటమిల పార్టీ దేనని ఆయన దిమా వ్యక్తం చేశారు.రాష్ట్ర భవిష్యత్తు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమిల పార్టీ అన్ని వర్గాల ప్రజానికానికి వర్తించే విధంగా సంక్షేమ పథకాలను తీసుకోరాను న్నాయని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే కూటమి పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ప్రజానికం బ్రహ్మారథం పడుతూ రాజ్యాధికారాన్ని అందించేందుకు సంసిద్ధులవుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే పార్టీలకతీతంగా పార్టీని ఫిరాయించి కూటమి పార్టీ కివైపు ఆకర్షితులవుతూ అధికా



రం అందించేందుకు సంసిద్ధులు అవుతు వస్తున్నా రన్నారు.త్వరలో జరగబోయే 2024 ఎన్నికల్లో కూటమిల పార్టీ అధికారం చేజిక్కించుకొని పాలన సాగిస్తుందని జోష్యంచెప్పారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కుంచి టిగ వక్కలిగ సాధికారిక కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీ పీలు బజ్జప్ప, అరుణ ఆదినా రాయణ, చందకచర్ల సర్పంచ్ దేవుల నాయక్, మాజీ మండల్ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ ,క్రిష్టప్ప గురు సిద్ధప్ప , డబ్ల్యూయుఎ మాజీ చైర్మెన్ మల్లేశప్ప ,శేషాద్రి రాంభూపాల్ రెడ్డి, రమేష్ మూర్తి నాయక్ ,ప్రకాష్ నాయక్ ,గంగాధర్ వార్డు నెంబర్ వెంకటేష్, గోపీనా యక్, కోట్ల రంగనాథ్, నరేష్ , నాగరాజు ,చిన్న చెన్నయ్య, అంజనప్ప , శ్రీనివాసులు, నాగరాజు, కరియన్న కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘ ఆవిర్భావ, మహిళా దినోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్ :**



శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం,మహిళా దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలోని యన్.జి.ఓ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ మహిళా మణులు దృఢం చెన్నమ్మ, అన్నం శాంతమ్మ, చింతా సర స్వతి, పూల కుసుమ కుమారి, మించల శాంతమ్మ, మోక కృష్ణ వేణి, గాజుల సత్య వతి, మాసగాని ప్రసన్న లక్ష్మి, కాకర్ల శ్రీవాణి, అన్నం జయలక్ష్మి లతోపాటు హాజర య్యారు.కుల పెద్దలు అంగజాల ఈశ్వర య్య, పూల అశ్వర్థనా రాయణ, మించల వెంకటరమణ, తీరుపల్లి వెంకటా చలపతి, పిడుగు నరసింహులు, కుటాల శ్రీరాములు, చిన్నకోట్ల తిరుపాలు, ఆనందం అంజినప్ప, అదునుకోట సత్యం, పూల ఉత్తన్న, బాలప్ప గారి గంగులప్ప, పూల సుబ్బరామయ్య, గడ్డం ఆదినారాయణ తదితరులను సంఘం దుశ్యాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చింతకుంట రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి దృఢం శ్రీనివాసులు, ఉపా ధ్యక్షులు బైరిశెట్టి, సుంకర రవి, మోకా హరి మోహన్, అన్నం జనా ర్థన, వలసాని ఉత్తన్న, గాజుల సోమశేఖర్, అటకారి శివ శంకర్, షిర్డి సాయి సురేష్ కుమార్, కమ్మల బాలా జీ, కుటాల లక్ష్మణ, పూల నారాయణ, పులగంటి నారాయణ, దృఢం సుధాకర, కొత్త రమేష్, కనిగొండ నరే ష్, బాసింగాల రాజశేఖర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం మైనార్టీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో అనంతపురం నగరంలోని ఎంఐఎం పార్టీకి చెందిన 100 కుటుంబాలు చేరారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం అభివృద్ధి పథకాల అమలుతో పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదాదేవికి అపూర్వ స్వాగతం

### - రోజురోజుకు పెరుగుతున్న ప్రజా మద్దతు

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి కందికుంట యశోద దేవి రోజు రోజుకి ప్రచా రాన్ని మరింత ఉధృతంగా కొనసాగించడం జరుగుతుం ది. అందు లో భాగంగానే ఆదివారం కదిరి పట్టణం లోని నిజాంవలి కాలనీ లో ఉన్న 15వ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం కందికుంట యశోద దేవి కొనసాగించారు. వార్డులోని ఇంటింటికి వెళ్లిన కంది కుంట యశోద దేవికి ప్రజల సైతం భరోసా కల్పిస్తూ ప్రచార కార్య క్రమంలో పాలుపం చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మె జార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కందికుంట యశోదా దేవి అభ్యర్థిం చడంతో మహిళలు సైతం అభయమిస్తూ గెలిపించుకుంటామని పేర్కొనడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల ను కందికుంట యశోదాదేవి ఓటర్లకు వివరిస్తుంటే వారిలో సైతం చైతన్యం కలిగింది. అనంతరం యశోదా దేవి మాట్లా డుతూ... ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ కి నిజాంవలి కాల నీ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో అత్యధిక నిధుల కేటాయించి అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. ప్రభు త్వం వచ్చాక కనీసం సిమెంట్ రోడ్లు కూడా వేయలేని దుస్థితి నెలకొందని ఆరోపించారు. టిడిపి ప్రభు త్వం వచ్చిన వెంటనే వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు ప్రజల అభివృ ద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం కేవలం మాటల గారెడి కే పరిమితమైందని విమర్శించారు. వైసీపీ ని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. కదిరి నియోజక వర్గంలో కందికుంట వెంకటప్రసాద్ కుటుం బం అంటే ఎంతో ప్రేమ అభిమానులు చూపు తారని , ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మె ల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, తెలుగు జిల్లా అధ్యక్షులు బాబ్జాన్, 15వ వార్డు ఇంచార్జ్ హైదరవలి, మున్సి పల్ మాజీ చైర్ పర్సన్ సురియాభాను, కౌన్సిలర్ లు ఆల్ఫా ముస్తఫా, నాయకులు మహబూ బ్బాషా , అహ్మద్ హలీ, మా భాష, ఖలీల్, బాబ్జాన్, ఇమామ్, ఆయుబ్ ఖాన్, గోపాల్, అస్లం, విశ్వనాథ్, సిఎ ఫారూఖ్, సలాంబిడి ఇస్మాయిల్, నాసిర్, శంకర, నాగప్ప మేకల రమణ, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కొమ్మినేని కల్పనా చౌదరి, రాజశే ఖర్ అరుణ, గంగరత్నమ్మ,ఫరీదా, ఐటిడిపి నాయకులు జెఎస్ మన్సూర్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.



# ఐరావత వాహనంపై దర్శనమిచ్చిన చంద్రమౌళీశ్వరుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గవి మఠం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం నాలుగో రోజు ఉత్సవాల్లో భాగంగా రాత్రి చంద్రమౌళీశ్వరుడు ఐరావత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని అర్చకులు విరుపాక్షి ఉదయాన్నే గవి సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు ఆచరించారు. సాయంత్రం చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ చిట్టెమ్మ పర్యవేక్షణలో ఉత్సవ విగ్రహాన్ని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఐరావత వాహనం వద్దకు తీసుకెళ్లారు. తదుపరి స్వామి వారిని ఐరావత వాహనంపై కొలువు తీర్చి విశిష్ట పూజలు చేశారు. గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు స్వామి వారిని ఊరేగించారు. ఐరావత వాహనంపై ఊరేగుతున్న చంద్రమౌళీశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని తరించారు. ఊరేగింపులో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనోత్సవాన్ని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కళ్యాణి స్వామి, ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సంఘం ప్రతినిధులు పెద్ద వీరప్ప, పాల్తూరు శంకర్, ఎంపీ. మల్లికార్జున, మఠం సిబ్బంది నారాయణస్వామి, మధు, రఘురాములు, వెంకటేశులు, కరిబసి, గణేష్ భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి నుంచి వైసీపీలో భారీగా చేరికలు

**– కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్**



కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి, సంక్షేమ సారధి.. జగన న్న అందించే పథకా లకు ఆకర్షితులై ఆది వారం కదిరి మున్సి పాలిటీ పరిధిలోని డిష్ చంద్ర ఆధ్వర్యంలో 3, 35 వార్డుల నుంచి బిజెపికి చెందిన 80 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, హిందూపురం పార్ల మెంట్ ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జెండాలు జతకట్టిన బూటకపు పార్టీలను వీడి సంక్షే మం, అభివృద్ధితో పాటు సామాజిక న్యాయం అందిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారం దరికీ అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాలుగా వివిధ హోదాలలో బిజెపికి సేవలంది స్తున్న ఆ పార్టీ నాయ కులు వైఎస్ఆర్సిపి లో చేరడం శుభసూచ కమన్నారు. ఒక్కొక్కరు 100 ఓట్లు వేపించ గలిగే సత్తా కలిగిన నాయకులు చేరడంతో పార్టీ మరింత బలో పేతం అవుతుందని తెలిపారు. జగనన్నను రెండవసారి ముఖ్య మంత్రిని చేయడానికి ప్రతి వైఎస్ఆర్సిపి సైనికుడు ప్రధాన పాత్ర పోషించాలని కోరుతు న్నాను. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షే మ పథకాలకు ఆకర్షితులవడంతో పాటు, సౌమ్యుడు విద్యావంతుడు అయినటువంటి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ గారి సారథ్యంలో పనిచే యాలనే సంకల్పంతో పార్టీలో చేరడం ఆనందంగా ఉంద న్నారు. అత్యధిక మెజారిటీ సాధించ గలిగే మొదటి పది స్థానాలలో కదిరి నియోజకవర్గం ఉం టుందని, అదేవిధంగా జిల్లాలో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉండే ప్రశ్నాపత్రం ఎవరైనా లీక్ చేస్తే క్రిమినల్ చర్యలు

**– జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నేటి నుంచి జరగనున్న పదవ తరగతి ప్రశ్న పత్రాల్లో క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉంటుందని, విద్యార్థులు ఎవరైనా లీక్ చేస్తే వెంటనే తెలిసిపోతుందని, దీనిని ట్యాంపర్ చేయడానికి ఎవరు సాహసించవద్దని, లీక్ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ ఆదివారం విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఇఓ మీనాక్షి పదవ తరగతి పరీక్షల సన్నద్ధత గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి 30వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 115 పరీక్ష కేంద్రాలలో మొత్తం 27,555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నారన్నారు. ప్రశ్నాపత్రాల్లో ప్రతి పేజీలోనూ ప్రత్యేకంగా తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉంటుందని, ఎవరైనా విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని లీక్ చేస్తే వెంటనే అది ఏ అభ్యర్థి ఏ పరీక్షా కేంద్రం నుండి బయటపడిందో వెంటనే తెలుస్తుం దన్నారు. యాక్ట్ 25 అమలులో ఉందని, ప్రశ్నాపత్రం లీక్ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. విద్యా ర్థులను ఉదయం 8:45 నిమిషాల నుంచి 9:30 వరకు పరీక్ష కేంద్రాల లోనికి అనుమతిం చడం జరుగుతుందని అన్నారు ఉద యం పది గంటల తర్వాత విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరగదని, కావున విద్యార్థులు ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కోరారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ధైర్యం చెప్పాలని, మంచి భోజనం అందించాలని సూచించారు. వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించేలా చూడాలని అధికారులకు సూచించారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం..

**– పటిష్ట ఏర్పాట్లు చేసాం : ఆర్జెడి రాఘవరెడ్డి**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆర్జెడి, పరీక్షల పరిశీలకులు రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక డిఇఓ కార్యాలయంలో ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి, ఏపి గోవింద్ నాయక్ తో కలిసి వివరాలను వెల్లడించారు. జిల్లా వ్యాప్తం గా 585 పాఠశాలల నుండి 40,063 మంది విద్యార్థులు పరీక్షల కు హాజరవుతా రన్నారు. జిల్లా వ్యాప్తంగా 33 స్టోరేజ్ పాయింట్స్ ఏర్పాటు చేశామన్నారు. 142 పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని, అలాగే ఏడు రూట్లలో స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తుం దన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలిసారిగా ఎంఈఓల కు మండల పరీక్షల అధికారులుగా స్థానికంగా కొన్ని బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉండదంతో పాటు మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం చల్లటి మంచినీటిని, పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆర్జెడి రాఘవరెడ్డి సూచించారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం




# గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల గట్టి భద్రత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణను పోలీసు అధికారులు పరిశీలించారు. ఆదివారం జరిగిన ఏపీపీఎస్సీ, గ్రూప్ – 1 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన 33 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీసులు చేపట్టారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలను అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డిలు సమీక్షించారు. గ్రూప్– 1 పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతించకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు పరుస్తు న్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నారు.



## వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర



కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కదిరి పట్టణానికి చెందిన వంకధార రాఘవేం ద్రను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్యలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.